**[21-B102]**

# AT THE END OF FIRST SEMESTER (CBCS PATTERN) EXAMINATION

## GENERAL TELUGU - PRACHEENA TELUGU KAVITHVAM

## (COMMON FOR ALL DEGREE COURSES)

## UG PROGRAM (4 YEARS HONORS)

*(w.e.f. Admitted Batch 2020-21)*

**Time : 3 Hours** **Maximum : 75 Marks**

### విభాగం - అ

I. క్రింది వాటిలో ఒక పద్యానికి ప్రతి పదార్ధ తాత్పర్యాలను రాయండి. (8)

అ) "కడుఁజనువాడునై పురుషకారియు దక్షుఁడునైన మంత్రి పెం
పడరఁగ రాజపుత్రుల మహాధనవంతులఁజేసి వారితో
నాడఁబడి పక్ష మేర్పడఁగ నుండఁడుగా, ధనమెట్టి వారికిం
గడుకొని చేయకుండునె జగన్నుత! గర్వము దుర్విమోహమున్"

(లేదా)

ఆ) "వీరాలాపము లాడనేల వినుమీ విశ్వప్రకాశంబుగాఁ
బారావారముఁ గట్టి రాఘవుఁడు కోపస్ఫూర్తి దీపింపఁగా
ఘోరాజిన్ నినుడాసి లావుకలిమిన్ గోటీరయుక్తంబుగాఁ
గ్రూరాస్త్రంబుల మస్తముల్ దునిమి ఛుక్తుల్ వెట్టు 'భూతాళికిన్".

II. క్రింది వాటిలో ఒక పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించండి. (1×3=3)

అ) "హరి మర్దింతుమొ? ....... బ్రమథవ్రాతంబు రౌద్రాకృతిన్"

ఆ) "ధరణిపు జక్క గట్టెదరు దక్కి ..... నీతి కొల్పునన్".

III. క్రింది వాటిలో **నాలుగు** వాక్యాలను సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. (4×3=12)

1. "ఋణములిత్తె యుత్తమ బుద్ధిన్"
2. "ఎలుక మీది కోపమున నిల్లేర్చునట్లు".
3. "చెప్పంగవలయుఁ దగియెడు బుద్ధుల్".
4. "తనువుల స్థిరములు ధనములుకల"
5. "కీర్తి యొక్కటి భువి ఖిలము గాకుండు".

IV. క్రింది వాటిలో **నాలుగు** ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (4×3=12)

1. ఉద్యోగులపట్ల రాజు వ్యవహరించవలసిన తీరును తెలపండి.
2. ప్రమథగణం దక్షుని యజ్ఞాన్ని ధ్వంసం చేయగా, అక్కడివారు పడిన పాట్లు ఏవి?
3. ధౌమ్యుని ఉపదేశం తరువాత ఏమి జరిగింది?
4. నలగామరాజు ఎందుకు కలత చెందాడు?
5. తిక్కన కవి గురించి రాయండి?
6. రావణుడు బెదిరించగా విలపిస్తున్న సీతను చూసి హనుమంతుడు ఏమని భావించాడు?

V. క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (1×8=8)

1. అ) ప్రజాపాలనలో రాజులు పాటించవలసిన ధర్మాలేవి?

(లేదా)

ఆ) 'దక్షయజ్ఞం' పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

2. అ) ధౌమ్యుడు పాండవులకు చేసిన ధర్మోపదేశాన్ని వివరించండి. (1×8=8)

(లేదా)

ఆ) 'పలనాటి యుద్ధంలో బాలచంద్రుని యుద్ధకౌశలాన్ని వర్ణించండి.

3. అ) 'రాజనీతి' పాఠ్యభాగం ఆధారంగా నన్నయ కవితారీతులను వివరించండి. (1×8=8)

(లేదా)

ఆ) సీత రావణుని నిందిస్తూ, రాముని కీర్తిస్తూ చెప్పిన విషయాలేవి?

**విభాగం - ఆ**

VI. క్రింది వాటిలో **నాలుగు** పదాలను విడదీసి సంధి పేరు రాయండి. (4×1=4)

1. పక్షమేర్పడ.
2. రాజాన్వయ.
3. కట్టెదురు.
4. ఇంధనౌఘ
5. అత్యుగ్రము
6. ఇబ్బంగి.

**VII.** క్రింది వాటిలో **నాలుగు** పదాలకు విగ్రహవాక్యం రాసి, సమాసాల పేర్లు రాయండి. **(4×1=4)**

1. తనయిల్లు
2. సహస్రాక్షుడు
3. కోపానలము
4. మానావమానములు
5. అహీనము
6. శింశుపావృక్షము.

**VIII.** క్రింది వాటిలో **ఒక** అలంకారానికి లక్షణలక్ష్య సమన్వయాలు రాయండి. **(1×4=4)**

1. అంత్యానుప్రాసాలంకారం.
2. ఉత్ప్రేక్షాలంకారం.

**IX.** క్రింది వాటిలో **ఒక** ఛందస్సుకు లక్షణలక్ష్య సమన్వయాలు రాయండి. **(1×4=4)**

1. శార్దూలం.
2. కందం.

# [21-B102]

## AT THE END OF FIRST SEMESTER (CBCS PATTERN) DEGREE EXAMINATIONS

## GENERAL TELUGU-PRACHEENA TELUGU KAVITHVAM

## (COMMON FOR ALL DEGREE COURSES)

## UG PROGRAM (4 YEARS HONORS)

*(w.e.f. Admitted Batch 2020-21)*

**Time : 3 Hours** **Maximum : 75 Marks**

### విభాగము - అ

**అ)** ఈ క్రింది వాటిలో ఒక **పద్యానికి** ప్రతిపదార్థ తాత్పర్యాలను వ్రాయండి. (1×8=8)

"బహుధనధాన్యసంగ్రహముబాణశరాసనయోధవీరసం
గ్రహమునిరంతరాంతరుదకంబులుఘాసరసేంధనౌఘసం
గ్రహమునవేకయంత్రములుగల్గియసాధ్యములైద్విషద్భయా
వహాలగుచుండనొప్పునెభవత్పరిరక్ష్యములైనదుర్గముల్ ".

**(లేదా)**

"ఆరూఢప్రతిమానవిక్రమకళాహంకారతేజోనిధిన్
శ్రీరామున్నుగుణాభిరాముదెగడన్జైకొన్ననిన్నాజిలో
దారన్దాంగిలితంచునిష్ఠురగతిన్దండించిఖండింపము
న్నీ రెట్టైనసుదాటివచ్చునలుకన్నేడెల్లిశాంతింపుమా ".

[Turn over

ఆ) ఈ క్రింది వాటిలో ఒక **పద్యాన్ని** పాదభంగం లేకుండా పూరించండి. (1×3=3)

"స్థూలసమున్నతాంగులు ... ... ... గణనాథుపాలికిన్"

**(లేదా)**

"ధరణిపుచక్క ... ... ... నీతికొల్పునన్".

ఇ) ఈ క్రింది వాటిలో **నాలుగు** వాక్యాలకు సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి. (4×3=12)

1. వార్తయందుజగమువర్తిల్లుచున్నది.
2. ఆక్షణమువచ్చెద్రిలో కభయంకరాకృతిన్.
3. పురుషార్థమునకుహానిపుట్టకయున్నే.
4. బలుసాకుతినియైనబ్రతుకగగలము.
5. రాముడేరీతిలంకకురాగలండు.
6. చెప్పనేటికినీవెచూచెదవుగాక.

ఈ) ఈ క్రింది వాటిలో **నాలుగు** ప్రశ్నలకు సంగ్రహంగా సమాధానాలు వ్రాయండి. (4×3=12)

1. ఉద్యోగుల పట్ల రాజు వ్యవహరించవలసిన తీరును తెలపండి.
2. దక్షుని కోసం వెదుకుతూ ప్రమథనాథులు చేసిన పనులు ఏవి?
3. ధౌమ్యుడు పాండవులకు ధర్మోపదేశం ఎందుకుచేశాడు?
4. పారిపోతున్న తనసైన్యానికి నరసింహరాజుచెప్పిన ధైర్య వచనాలను తెలపండి.
5. త్రిజటతన స్వప్నాన్ని గురించి తోటి కావలి కత్తెలతో ఏమని చెప్పింది.
6. ఆది కవి నన్నయ గురించి రాయండి.

ఉ) ఈ క్రింది వాటిలో **మూడు** ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు వ్రాయండి. (3×8=24)

1. నారదుడు ధర్మరాజుకు చెప్పిన రాజనీతిని సంగ్రహంగా తెలపండి.
2. 'దక్షయజ్ఞం' ఆధారంగా నన్నెచోడుని కవితా వైభవాన్ని వివరించండి.
3. ధౌమ్యుడు పాండవులకు చేసిన ధర్మోపదేశాన్ని వివరించండి.
4. పలనాటియుద్ధంలో బాలచంద్రుని యుద్ధ కౌశలాన్ని వర్ణించండి.
5. సీత రావణుని నిందిస్తూ, రాముని కీర్తిస్తూ చెప్పిన విషయాలేవి?
6. 'సీతారావణసంవాదం' ఆధారంగా మొల్ల కవితారీతులను విశదీకరించండి.

## విభాగము - ఆ

క) ఈ క్రింది వాటిలో **నాలుగు** పదాలను విడదీసి సంధి పేరు వ్రాయండి. (4×1=4)

1. నాయెడ
2. ఇమ్మాడ్కి
3. కౌరవాన్వయము
4. మహేశ్వరుడు
5. పడగొట్టి
6. శతైకవృద్ధి

ఖ) ఈ క్రింది వాటిలో **నాలుగు** సమాసాలకు విగ్రహవాక్యాలు, సమాసనామాలు వ్రాయండి. (4×1=4)

1. ఆయుర్వేదము
2. ధనదాన్యములు

3. కోపానలము
4. పుణ్యకర్మములు
5. దశశిరములు
6. ముక్కంటి

గ) ఈ క్రింది వాటిలో **ఒక** అలంకారానికి లక్షణ లక్ష్య సమన్వయాలు వ్రాయండి. (1×4=4)

1. ఉపమాలంకారము
2. వృత్త్యనుప్రాసాలంకారము

ఘ) ఈ క్రింది వాటిలో **ఒక** ఛందస్సుకు లక్ష్య లక్షణ సమన్వయాలను వ్రాయండి. (1×4=4)

1. శార్దూలం
2. ఉత్పలమాల